కర్నూలు । నంద్యాల
వార్త
9 ఆగస్టు 2025 శనివారం పేజీలు 4

## ప్రభుత్వ డాక్యుమెంట్లను.. అప్లోడ్ చేయాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, ఆగస్టు 08, ప్రభాత వార్త :** అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలకు చెందిన డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. శుక్రవారం సాయంత్రం ఈటీపిఎస్ ఆన్లైన్ పోర్టల్ లో డాక్యుమెంట్ అప్లోడ్ చేసే అంశం పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో, తహసిల్దార్ లతో, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలకు సంబంధించిన చట్టాలు, నియమ నిబంధనలు,కోర్ ఆర్డర్లు, మెమో లు, జీఓ లు, సర్క్యులర్ లు, ప్రొసీడింగ్ లు తదితర ముఖ్యమైన డాక్యుమెంట్లు స్కానింగ్ చేసి ఈటీపిఎస్ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు..తహసీల్దార్లు, ఎంపిడిఓ లు కూడా తమ కార్యాలయాల డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలన్నారు.. రియల్ టైం గవర్నెన్స్ లో ఈ ప్రక్రియను నిర్వహించడం జరుగుతోందని, అన్ని శాఖల అధికారులు మూడు రోజుల లోపు డాక్యుమెంట్ ల అప్లోడ్ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.. ఈ అంశం పురోగతిపై పర్యవేక్షించాలని కలెక్టర్ డి ఆర్ ఓ ను ఆదేశించారు... టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



## వైభవంగా ప్రారంభమైన.. శ్రీ రాఘవేంద్రస్వామి ఉత్సవాలు

- ధ్వజారోహణంతో ఉత్సవాలకు అంకురార్పణ
- గోపూజ, అశ్వపూజ, ధాన్యపజ, లక్ష్మి పూజలతో ఉత్సవాలకు శ్రీకారం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**మంత్రాలయం, ఆగస్టు08, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో 354వ ఆరాధన ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పీఠాధిపతి ధ్వజారోహణంతో ఈ ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. అంతకముందు శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదాపూజ, అష్టోదకం, మంగళహారతి తదితర విశేష పూజలు చేశారు. సాయంత్రం గోపూజ, అశ్వపూజ, ధాన్యపూజ, లక్ష్మిపూజ తదితర పూజలు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాలను ప్రారంభం చేశారు. ఈ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.



## అనురాగానికి ప్రతీక.. రక్షాబంధన్ వేడుక..!

- సోదరి ప్రేమను పంచే రాఖీ బంధం..
- అపురూపం..అన్నా చెల్లెళ్ల అనుబంధం..
- తరాలు మారినా తరగని సంప్రదాయం..
- సొంత ఇంటికి తరలి వెళ్తున్న అక్కలు, చెల్లెళ్లు..
- నేడు రాఖీ పౌర్ణమి..(రక్షబంధన్)



"ఆడపడుచులు తమ మెట్టింటి నుండి పుట్టింటికి వచ్చి సోదరుల ముంజేతికి రక్షా కడతారు.. అన్నాచెల్లెల మధ్య అనురాగానికి ప్రతీకగా కాకుండా సమాజంలో మానవ బంధాలను పెంచడంతోనూ రాఖీ పండుగ దోహదపడుతుందని చెప్పవచ్చు.. శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే రక్షాబంధన్ ఏటా ఎంతో ఘనంగా జరుపునే పండుగ.. ఈ ఏడాది కూడా అన్నా చెల్లెళ్ల అనుబంధానికి, ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక కానుంది..మనదేశ సంస్కృతి సంప్రదాయంలో పండుగలకు కుటుంబ వ్యవస్థకు ఎంతో విశిష్టత ఉంది.. రాఖీ పండుగ రుతుక్రమాన్ని శ్రాస్త్రీయతను తెలుపుతోంది.. శ్రావణమాసం ప్రకృతి రుతువులలో వచ్చే ముఖ్యమైన మాసం.. ఈమాసంలో వచ్చే అతి ముఖ్యమైన పండుగలో రాఖీ పండుగ ఒకటి.. సోదర సోదరీమణులు ఆత్మీయత అనురాగాలకు సూచకంగా దీనిని నిర్వహించుకుంటారు.. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచేది రాఖీ పండుగ..ఆడపిల్లకు తండ్రి తర్వాత అంతటి రక్షణగా నిలిచేది సోదరుడు..అందుకే తన సోదరుడు ఉన్నత స్థితిలో ఉండాలని ప్రతి సోదరి ఆకాంక్షిస్తుంది..తండ్రి ఉన్నా లేకపోయినా "పుట్టినింటి ప్రేమ"ను పంచే వ్యక్తి అన్న, ఆ సోదరుడి క్షేమాన్ని, ఉన్నతిని కోరుకుంటూ అతడి చేతికి 'రక్ష'ను సోదరి కడితే, ఆ రక్ష కట్టిన తోబుట్టువు జీవితాంతం రక్షణగా నిలుస్తానని, తన సోదరి జీవితం హాయిగా సాగిపోవాలని ప్రేమతో మిఠాయి తినిపిస్తాడు సోదరుడు..ఈ అద్భుత అనురాగ ఘట్టానికి సాక్షీ భూతంగా నిలిచేదే 'రాఖీ పండుగ'.. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చేటువంటి పౌర్ణమిని రాఖీ పండుగ పేరుతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవటం ఆనవాయితి.."

**కోసిగి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** సృష్టిలో తియ్యని పవిత్ర బంధం సోదరీ సోదరమణుల అనుబంధం.. అటువంటి బంధాన్ని గుర్తు చేస్తూ చెల్లెలు, ఓ అక్కా తన అన్న లేదా తమ్ముడి చేతికి రక్షాబంధనం కడితే నీకు రక్షగా నేనున్నానంటూ సోదరుడు అభయమిచ్చేదే రాఖీ పౌర్ణమి పర్వదినం. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమిని రాఖీ పర్వదినంగా వేడుకగా జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో శ్రావణ పౌర్ణమికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీనిని కేవలం రాఖీ పౌర్ణమి గానే కాకుండా జంధ్యాల పౌర్ణమిగానూ, వైఖానస జయంతిగానూ, హయగ్రీవ జయంతిగా కూడా జరుపుకుంటారు. అయితే కొన్ని దశాబ్దాలుగా శ్రావణపౌర్ణమి అంటే అన్నా చెల్లెల్ల పండుగగా రాఖీ పౌర్ణమి సంతరించుకుంది..

**పురాణ ప్రశస్తి :** రక్షాబంధన్‌కు పౌరాణిక ప్రాశస్త్యం ఉంది.. పూర్వం రాక్షసులకు దేవతలకు భీకర యుద్ధం జరుగుతుంది..రాక్షసుల చేతిలో దేవతలు ఓడిపోయారు..దీంతో నిరాశలో ఉన్న ఇంద్రుడు తన రాజధాని అయిన అమరావతిలో దాక్కుంటాడు.. అయితే అమరావతిపై రాక్షసరాజు దండయాత్ర చేయబోతున్నాడని గ్రహించిన ఇంద్రుడి భార్య శచీదేవి పార్వతి పరమేశ్వరులను, లక్ష్మినారాయణలను అత్యంత భక్తితో పూజిస్తుంది..ఆ పూజలో...

• వివరాలు 2లో

## భక్తి ప్రపత్తులతో .. సామూహిక వరలక్ష్మీవ్రతం



**కర్నూలు విద్య, ఆగష్టు 8, ప్రభాతవార్తః** దయగల తల్లి మము మ్రకావవమ్మా.. మా పసుపు కుంకుమలకు నీవే రక్ష తల్లి.. అంటూ ముత్తయిదువులంతా భక్తిశ్రద్దలతో శ్రావణమాసం పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం సందర్భంగా విశ్వహిందూపరిషత్ శ్రీఆభయాంజనేయస్వామి ప్రఖండలోని శ్రీసద్గురు త్యాగరాజ సీతా రామాలయం, హరిచంద్రశరీన్‌నగర్‌లో మాతృశక్తి విభాగ్ (కర్నూలు, ఆదోని, నంద్యాల జిల్లాలు) పావని ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక శ్రీవరలక్ష్మీవ్రతం అంగరంగవైభవంగా నిర్వహించబడుతుంది. అద్భుతంగా అలంకరించిన శ్రీవారి మహాలక్ష్మీకి షోడషోపాచార పూజ, అష్టోత్తర శతనామపూజ సామూహికంగా నిర్వహించారు. బెంగళూరు నుండి ప్రత్యేకంగా తెప్పించిన మహాలక్ష్మిదేవికి ఎంతో ఇష్టమైన 108 కమలాలను ఆదేవేరికి అలంకరించారు. ఇలాంటి సామూహిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మహిళల్లో హిందూ సంఘటన, సనాతన ధర్మం మన పండుగల విశిష్టత తెలియజేయబడుతుందని తద్వారా వారి వారి కుటుంబాల్లో భారతీయ సాంస్కృతిక సాంప్రదాయాల ఆచారం సాధ్యమవుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో లావణ్య, పుష్పలత, మహాలక్ష్మీ, ఉమాదేవి, వెంకటేశ్వరమ్మ, హేమలత, దివ్య, వనజ తదితరులు పాల్గొన్నారు.

## గాజులదిన్నె ప్రాజెకులోకి.. ఎల్లెల్సీ నీరు విడుదల



**గోనెగండ్ల, ఆగస్టు ,8,ప్రభాతవార్త** తుంగభద్ర దిగువ కాలువ నుంచి గోనెగండ్ల ఎస్కేప్ చానల్ ద్వార గాజులదిన్నె ప్రాజెక్టులోకి 111 క్యూసెక్కుల నీటిని శుక్రవారం ఇరిగేషన్ అధికారులు మళ్లించారు.గోనెగండ్ల సెక్షన్‌కు తుంగభద్ర దిగువ కాలువ నుంచి 150 క్యూసెక్కులు చేరడంతో గాజులదిన్నె ప్రాజెక్టుకు 111క్యూసెక్కులు మళ్లించారు.అలాగే కోడుమూరు కు 20 క్యూసెక్కులు విడుదల చేశారు.మిగిలిన 29క్యూసెక్కులను గోనెగండ్లలోని పీడీ,ఎం ఎల్ఎస్‌వో,డీపీ 86 కాలువల కింద సాగుచేసిన పొలాలకు గోనెగండ్ల,అలువాల తాగునీటి పథకాలకు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## మద్యం కోసం డబ్బులివ్వలేదన్న కోపంతో.. తల్లిని హత్య



**కర్నూలు హాస్పిటల్ ఆగస్టు 8 ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని బుధవారపేటలో మానవత్వం మంటగలిసిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో ఓ కుమారుడు తన తల్లినే హత్య చేసిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపు తోంది. స్థానికంగా నివసిస్తున్న రుద్రాక్షల ఎల్లమ్మ తల్లి (వయస్సు 75) తన ఇంట్లో మంగళవారం అర్ధరాత్రి నిద్రలో ఉండగా, ఆమె కుమారుడు జమ్ములు (వయస్సు 40) ఈ హత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రాత్రి 3 గంటల సమయంలో మద్యం కోసం డబ్బులు అడిగిన కుమారుడు తల్లి నిరాకరణతో ఆగ్రహించి ముక్కు మూసి ఊపిరి ఆడనివ్వకుండా చేసి హత్య చేసినట్టు అనుమానిస్తున్నారు. ఈ ఘటనను ఇంట్లో ఉన్న మనవడు పురుషోత్తం గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు.కుటుంబ కలహాల నేపథ్యం , మద్యం వ్యసనం మూలంగా ఇంతటి హృదయ విదారక ఘటన జరగడం పట్ల స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## మహానందిలో.. వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతం



**మహానంది, ఆగష్టు 8, ప్రభాతవార్తః** మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీకామేశ్వరీ అమ్మవారికి మూడవ శుక్రవారం పురస్కరించుకొని విశేషపూజలు నిర్వహిం చారు వేదపండితులు, అర్చకులు అమ్మవారికి అభిషేక అర్చనలు, ప్రత్యేక అలంకార హారతీపూజలు 250 కేజీల పసుపు కొమ్ములతో అమ్మవారికి ప్రత్యేక అలంకారం. పరిసరాలు సుందరంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. స్థానిక అభిషేక మండపంలో వరలక్ష్మీవ్రతం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ రమాదేవి, పూజ దాతలు గౌరి నందన్ సరస్వతీ దంపతులు వందలాది మహిళలతో సామూహిక వరలక్ష్మీవ్రతాన్ని ప్రారంభించగా వేదపండితులు వేదమంత్రాలతో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజల అనంతరం వరలక్ష్మీవ్రతానికి శ్రీకారం చుట్టారు. వేదమంత్రోచ్చరణల మంగళవాయిద్యాల మధ్య వ్రతాన్ని చేపట్టారు. ముందుగా గణపతిపూజ, పుణ్యహావచనం, వరలక్ష్మీ కలశప్రతిష్ట అదాంగ పూజ, సోరజోలు చేసుకొని మహిళలు ఒకరికొకరు సోరంను కట్టుకున్నారు. పూజ అనంతరం అమ్మవారిని కోనేరులో నిమజ్జనం చేశారు. పాల్గొన్న వారందరిని దాతలు వాయినాలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణిచేశారు. వేలాదిమంది భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకొని అభిషేకార్చనలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఏఈవో మధు, పర్య వేక్షకులు శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల ్లయ్య దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నవకలశ పంచామృత తిరుమంజరం

**ఆళ్లగడ్డ, ఆగష్టు 8, ప్రభాతవార్తః** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీఅహోబిలం క్షేత్రంలో శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మీవ్రతం సందర ్భంగా దిగువ అహోబిలంలో శ్రీఅమృతవల్లి అమ్మవారికి నవకలశ పంచామృత తిరుమంజరం నిర్వహించారు. సాయంకాలం శ్రీఅమృతవల్లి అమ్మవారికి దేవస్థానం ప్రాంగణంలో పల్లకీ ఉత్సవం అమ్మవారికి విశేష ఊంజల్ సేవ నిర్వహించారు. చేరవచ్చిన ముత్తయిదువులకు గాజులు, కుంకుమ ప్రసాదం పంచిపెట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాలస్వామి, మణియార్ సౌమ్యస్వామి మరియు అర్చకులు పాల్గొన్నారు.




## నల్లమల నిషేదితమైన ప్రాంతాలలో.. వాటర్‌పాల్స్ అందాలు

: పర్యాటకులకు టూరిజం హాబ్‌గా ఏర్పాటు చేస్తే ఆదాయ వనరులు
: వర్షాకాలంలో నల్లమల అటవీ ప్రాంతంలో వాటర్‌పాల్స్ అందాలపై నిషేదం
: భారీ వర్షాలకు ఉప్పొంగిన గుమిత్తం వాటర్ పాల్స్
: కొలనుభారతి క్షేత్ర సమీపంలో మరో వాటర్ పాల్స్



**ఆత్మకూరు,ఆగష్టు08,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో నిషేదితమైన అటవీ ప్రాంతాలలో ఎన్నో వాటర్‌పాల్స్ అందాలు దాగి ఉన్నాయని చెప్పవచ్చు. పర్యటకులకు ఎంతో ప్రసిద్ది గాంచిన శ్రీశైల పుణ్యక్షేత్రంతో పాటు మహనంది, యాగంటి, ఆహోబిలం, కొలనుభారతి క్షేత్రం పరిధిలో ఎన్నో అందాలతో నిండిన నల్లమల అడవులు పచ్చటి ప్రకృతి మధ్యలో నీటి పర్వలతో ఎన్నో వింతలు, విశేషాలు ఉన్నా నల్లమల అటవీ ప్రాంతంలో నిషేదమైన ప్రదేశంలో వాటర్‌పాల్స్ ఉండడంపై అక్కడికి పర్యటకులను అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం జరుగుతుంది. ఈ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గాలలో పర్యటక కేంద్రానికి నిలయంగా టూరిజం హాబ్‌గా ఏర్పాటు చేయాలనది ప్రభుత్వ లక్ష్యంగా మారింది. ఇందులో భాగంగానే శ్రీశైలం నియోజకవర్గంలోని నల్లమల అటవీ ప్రాంతంలో భారీ వర్షాలు వచ్చాయంటే వాటర్ పాల్స్ అందాలు చూడదగ్గగా ఉంటాయి. ప్రస్తుతం అటవీశాఖ అధికారులు పర్యటక రంగంను అభివృద్ధి చేసే దిశగా అతివేగం ప్రమాదంకరం అంటూ నల్లమలలో ఉన్న పుణ్యక్షేత్రాలు, చెక్‌పోస్టుల దగ్గర భక్తులకు, పర్యటకులు టోకన్ రూపంలో అనుమతి ఇచ్చి పంపిస్తున్నారు. ఈ నేపద్యంలో వాటర్‌పాల్స్ ఉంటే ప్రదేశాలలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విదంగా టోకెన్ ఉంటే ప్రభుత్వానికి ఆదాయ వనరులు అధికంగా వస్తాయని పలువురు పర్యటకులు వాపోతున్నారు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వచ్చిన ఎందరో భక్తాదులు, పర్యటకులు నల్లమల అడవులు చూసేందుకు ఏకోటూరిజాలలో విడిది కేంద్రంగా ఏర్పాటు చేసుకోని పర్యటక రంగంలో భాగంగా నల్లమలలో ఉన్న పెద్దపులులు, ఎలుగుబంట్లు, దుప్పులు, జింకలు వివిద రకాల వన్యమృగాలను చూపించేందుకు ఏకో టూరిజం ద్వారా ప్రత్యేక జీపును ఏర్పాటు చేసి పర్యటకులను టూరిజం కేంద్రం నుంచి కొన్ని కీలో మీటర్ల మేర చుట్టు ఉదయం పర్యటకులకు అటవీశాఖ అధికారులు దగ్గర ఉండి చూపిస్తున్నారు. ఈ నేపద్యంలోనే నల్లమల అటవీ ప్రాంతంలో ఎంతో అరుదైన అందాలతో నిండి ఉన్న వాటర్ పాల్స్ చూసేందుకు వస్తున్న పర్యటకులకు అటవీశాఖ అధికారులు అడ్డం చెప్పడంతో ఎంతో మంది వెనుతిరిగి పోతున్నారు. 3నెలల పాటు పర్యటకులకు అందుబాటులో ఉండనున్నాయి. వర్షాలు తగ్గాయంటే అక్కడ వాటర్ పాల్స్ కనిపించపోవు. కొలనుభారతి అమ్మవారి క్షేత్రం సమీపంలో వాటర్‌పాల్స్‌పై అక్కడ భక్తులు ఆహ్లాదకరంగా ప్రకృతి అందాలతో వాటర్ పాల్స్ దగ్గర స్నానాలు చేసేవారు. ఆత్మకూరు మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామ సమీపంలో చిన్న గుమిత్తం దగ్గర వాటర్ పాల్స్ ఉండడంతో అక్కడ



అటవీశాఖ అధికారులు నిషేదితమైన ప్రదేశంగా ప్రకటించడంతో పర్యటకులు అక్కడ ఉండేందుకు పెద్దపులుల అభయారణ్యం కావడంపై పర్యటకులపై వన్యమృగాలు దాడి చేస్తాయని ఈ వాటర్ పాల్స్ నిషేదించడం జరిగింది. గతంలో ఇక్కడ కొంత మంది యువకులు రహస్యంగా స్నానాలు చేస్తున్న క్రమంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆ వాటర్‌పాల్స్ దగ్గర నెలకొంది. అప్పటి నుంచి వాటర్ పాల్స్ దగ్గరికి గ్రామస్తులను, ప్రజలను అనుమతించకుండా నిషేదమైన ప్రదేశంగా చేపట్టారు. నల్లమలలో పర్యటక రంగం అభివృద్ధి చేస్తే అటవీశాఖకు మరింత అదాయ వనరులు మెండుగా కనిపిస్తున్నాయి. నల్లమలలో వాటర్‌పాల్స్ ఉండడంతో భక్తాదులను, పర్యటకులను ఆకర్శిస్తున్నాయి. అయితే వర్షాకాలం వచ్చిందంటే భారీ వర్షాలతో వాటర్ పాల్స్ నల్లమల అటవీ ప్రాంతంలో ఎంతో కనువిందు చేస్తున్నాయి.

## శ్రీచౌడేశ్వరీ దేవి జ్యోతి ప్రజ్వాలన ఉత్సవాలు ప్రారంభం..





**కోసిగి, ఆగస్టు 8, ప్రభాతవార్త :** తొగట వీరక్షత్రీయుల ఆరాధ్యదైవమైన శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలు శనివారం సాయంత్రం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి..శావ్రణమాస మాఘశుద్ధ్య పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు గోవిందు స్వామి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నేతృత్వంలో అమ్మవారికి జలాభిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతిలతో ప్రత్యేక పూజలు చేపట్టారు..కోసిగిలోని కడపాళ్యంవీది, సిద్దప్ప పాలెం కాలనీలలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవికి భక్తులు నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలతో మొక్కులు తీర్చుకున్నారు..అంతకుముందుగా సాయంత్రం తుంగభద్ర నది నుండి పవిత్ర జలాలను జ్యోతిలలో కొలువుంచి, మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు.. ఈ సందర్భంగా మహిళలు కలశాలతో పవిత్ర తుంగభద్ర జలాలను స్వాగతించారు..ఈ జ్యోతి ప్రజ్వాలనను పుస్కరించుకుని శనివారం తెల్లవారుజామున అమ్మవారి స్వగృహం నుంచి జ్యోతులను వెలగించుకుని భక్తులు భజన గానాలుచేస్తూ ఊరేగింపుగా జ్యోతిఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఓంప్రకాష్, డీసీ.నారాయణలు తెలిపారు.. ఈకార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ పెద్దలు, కుల బాంధవులు, వందలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు..



# చంద్రబాబు మోసాలను ప్రతి గడపకు తీసుకెళ్తాం..!

**: వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి**



**పెద్దకడబూరు, జూలై 8, ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన మోసాలను ప్రతి గడపకు తీసుకెళ్తామని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి యువ నేత ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలో పీకలబెట్ట బాపులదొడ్డి గవిగట్టు పులికనుమ గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేశారు ప్రభుత్వ పథకాల పై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతగాని హామీలు ఇచ్చి చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాడని అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ప్రజలకు న్యాయం చేయలేకపోయాడని విమర్శించారు. చాలా గ్రామాల్లో తల్లికి వందనం పథకం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఒక ఇంట్లో ఒకరిద్దరుగా తప్ప చాలామంది పిల్లలకు తల్లికి వందనం డబ్బులు పడలేదని తమ దృష్టికి ప్రజలు తీసుకుని వస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే 20,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు గ్రామాల్లో ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారి బాధలు తెలుగుదేశం నాయకులకు కనిపించవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు పూజారి ఈరన్న, దొడ్డిమేకల చంద్రశేఖర్, ఆచారి ముక్కరన్న, అర్లప్ప, యల్లప్ప, పీకలబెట్ట సర్పంచ్ మూలింటి లక్ష్మి, మూకిరెడ్డి, నాగరాజు , బాపులదొడ్డి వైసిపి నాయకులు సర్పంచ్ చిన్న మహాదేవ, మహదేవప్ప, అయ్యప్ప, గవిగట్టు సర్పంచ్ నాగరాజు గాదిరెడ్డి, మునిస్వామి కాశీం, పులికను మా వైసీపీ నాయకులు పెద్ద మహాదేవ్, ఈరన్న, ఓబులేష్, వివిధ గ్రామాల వైసీపీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## టీడీపీతోనే సంక్షేమ పథకాలు, గ్రామాల అభివృద్ధి

**గోనెగండ్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని గోనెగండ్ల టీడీపీ టౌన్ అధ్యక్షుడు మహాల్ రహంతుల్లా అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో 236 బూత్‌లో ఆయన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్లలోని మండలంలోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీరోడ్డు,డ్రైనేజి ఏర్పాటు చేశామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ బలమైన కార్యకర్తలను కలిగి ఉన్నారని వచ్చే స్థానిక ఎన్నికలలోపు మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహాకారంతో మరింత బలపడుతుదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూరఅహ్మద్, మదీన కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల విద్యతోనే ప్రగతి పథంలో దేశం - ఏబీసీడబ్ల్యువో శ్రీనివాసులు

**గోనెగండ్ల, ఆగస్టు, 8, ప్రభాతవార్త**




బాలికల విద్యతోనే ప్రగతి పథంలో దేశం నిలుస్తుందని ఏబీసీడబ్ల్యువో శ్రీనివాసులు, హస్టల్ వార్డెన్ శిరీషా, టీడీపీ మండల కన్వీనర్ తిరుపత్యయ్యానాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని బాలికల బీసీ హస్టల్ నందు ఫ్రెషర్స్ మరియూ పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీసీడబ్ల్యువో శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలో మహిళలు విద్యలో దూసుకువెలుతున్నతీరును వివరించారు. అలాగే మహిళల విద్య,క్రమశిక్షణా బాలికల భద్రతా చర్యలు ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదం డ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రామాలయ భూమి పూజ

**ఆదోని, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మించతలపెట్టిన కోదండ రామాలయానికి బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమము నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా మధుసూదన శర్మ మాట్లాడుతూ మా అమరావతి నగర్ వార్డు లోని న్యూ అమరావతి నగర్ కాలనీలో దాదాపు 400కుటుబాలు నివాసం ఉంటున్నారని ఈ ప్రాంతంలో ఎటువంటి గుడి లేకపోవడము వలన శుభకార్యములు చేసుకోవాలనుకున్న లేదా పండుగలు వచ్చినప్పుడు దేవ దర్శనానికి వెళ్ళాలంటే చాలా దూరం వెళ్ళవలసి వస్తోందని అందువల్ల మా వార్డు ప్రజలందరి నిర్ణయం మేరకు రామాలయం నిర్మాణం చేసుకోవాలని నిర్ణయం చేసుకుని ఈరోజు భూమి పూజ కార్యక్రమము చేసినట్లు మధుసూదన శర్మ వివరించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మీసలీం, టిడిపి అమరావతి వార్డు ఇంచార్జీ మహమ్మద్ బాషా, బిజెపి నాయకులు సౌత్ జోన్ మండల అధ్యక్షుడు మహబూబ్ భాషా, ఆదోని బిజెపి సెంట్రల్ మండల అధ్యక్షుడు నాగార్జున, ప్రధానకార్యదర్శి పగడాల కిరణ్, కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం వెల్లాల మధుసూధనశర్మ చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు


**ఆస్పరి, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



మండల పరిదిలోని శంకరబండ గ్రామ సమీప రామతీర్థం కొండల్లో వెలసిన శ్రీవేదమాతగాయత్రీదేవి ఆలయంలో వరలక్ష్మి వ్రతం ఆలయ అర్చకులు రూపా మోహన్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పురస్కారించుకొని అమ్మవారికి గంగపూజ, ఆకు పూజ, కుంకుమార్చన, గాయత్రి హోమం, పంచామృతాభిషేంచ, మహా మంగళహారతి, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా గాయత్రి మాతా అలయంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. మధ్యాహ్నం భక్తులు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, పురుషోత్తంరెడ్డి, లక్ష్మికాంత్‌రెడ్డి, ముత్యాలరెడ్డి, సురేంధర్‌రెడ్డి, నాగేం ద్రరెడ్డి, అడ్వకెట్ మాధవకృష్ణ, గుర్రప్ప, రాజప్ప, రామాంజనేయులు, నారాయణరెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## విధ్యుత్ కార్యాలయం వద్ద స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ధర్నా

**పత్తికొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త:**




స్థానిక ఏపి ఎస్పీడీసీఎల్(విధ్యుత్) కార్యాలయం వద్ద స్మార్ట మీటర్లను రద్దు చేయాలని, ట్రూ ఆఫ్ చార్జీలను తగ్గించాలనిసిపిఐ నాయకులు ధర్నా చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతు స్మార్ట్ మీటర్లు పెట్టడాన్ని వెంటనే ఉపసంహ్మరించుకోవాలని, అలాగే సెకీ ఒప్పందాన్ని రద్దు, ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న చంద్రబాబు అప్పుడు వ్యతిరేకించాడని, అధికారంలోకి రాగానే స్మార్ట్ మీటర్లకు వత్తాసు పలుకుతు న్నాడని, గత ప్రభుత్వం కన్న కూటమి ప్రభుత్వమే వేగవంతంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తు 44 శాతం ప్రజలపై విధ్యుత్ భారాన్ని మోపిందన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్మార్ట్ మీటర్లను నిలిపి వేయకుంటే ఆంధోళనలు ఉధృతం చేస్తామని ఆన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాసాహేబ్, పార్టీ మండల కార్యదర్శి కారుమంచి, టౌన్ కార్య దర్శి నల్లమల రామాంజనేయులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా వరలక్ష్మీవ్రతం

**చాగలమర్రి, ఆగస్టు 8, ప్రభాతవార్తః**



మండలంలోని పలు గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి ఇంట్లో లక్ష్మీదేవి ప్రతిమలను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన పండ్లు, పూలు, పిండి వంటకాలు పెట్టి వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. ఈసందర ్భంగా పట్టణంలోని భారతీ విద్యామందిర్‌లో వేదపండితులు ప్రతాప్ శర్మ అధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు ఈవ్రతానికి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి సుబ్బారావు గుప్తా, ఉపాధ్యక్షులు మేడా ప్రభాకర్ మదల్లపల్లె సత్యనారాయణ, ఎస్ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని ప్రైవేట్ పాఠశాలల కార్యవర్గం ఎన్నిక

**ఆదోని, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆదోని యూనిట్ నూతన కార్యవర్గంను ఎన్ను కున్నారు. శుక్రవారం స్థానిక అక్షర శ్రీ పాఠశాలలో గౌరవ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. గౌరవ సలహాదారులుగా కేశవ నారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అధ్యక్షుడు గా నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి గా కృష్ణమూర్తి, ఆర్థిక కార్యదర్శి గా దశరథ రాముడు, ఉపాధ్యక్షులుగా నాగరాజ్, హుసేనప్ప, హరి పాండురంగ, జాయింట్ కార్యదర్శులుగా అఫ్జల్ రెహమాన్, రమేష్ బాబు, వినోద్ రెడ్డి, సభ్యులుగా వెంకటేశులు, జనార్ధన్, రాజశేఖర్, నాగరాజ్, గోవిందరాజులు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలలో అత్యధికంగా మెంబర్ షిప్ కల్గిన ఏకైక యూనియన్ అప్పుస్మా అని కొనియాడారు. సంఘటితంగా ఉండి సమస్యలను పరిష్కరించుకునేందుకు యూనియన్ తోడ్పాటు ఇస్తుందన్నారు. యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సమస్యల పరిష్కారానికి సంఘం చేయూత ఇస్తుందన్నారు. కరస్పాండెంట్లు మేఘనాథ్ రెడ్డి, తిప్పయ్య, రీనా పవిత్ర, రాము, హుసేనప్ప, కంబి రెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులకు తప్పని తిప్పలు..!

**రైల్వే పట్టాలపై నడిచి వెళ్లిన వైసిపి నాయకులు..**

**పెద్దకడబూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



మండల పరిధిలో పీకలబెట్ట గ్రామానికి శుక్రవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి వెళ్లిన వైసిపి నాయకులకు తిప్పలు తప్పలేదు. గ్రామ సమీపంలో రైల్వే లైనుకు గేటు లేకపోవడంతో పీకల బెట్ట గ్రామంలోకి వెళ్లాలంటే దూరంలో ఉన్న బ్రిడ్జి కింద నుంచి రావాల్సి ఉండగా భారీ వర్షాలకు కురవడంతో బ్రిడ్జి కింద నుండి గ్రామంలోకి పోవడానికి వీలు కాకపోవడంతో వైసిపి నాయకులు పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితర వైసిపి నాయకులు. తమ వాహనాలను రైల్వే లైన్ దగ్గరే ఉంచి రైల్వే పట్టాలపై వెళుతూ అవస్థలు పడ్డారు చాలా సంవత్సరాల నుండి గ్రామస్తులు ఈ రైలు పట్టాల పైనే వెళుతూ చాలా ప్రమాదాలు జరిగే జరిగాయి. అయినా కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామానికి రైల్వే గేటు ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్తులు నేటికీ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే బ్రిడ్జి గవిగట్టు సమీపంలో మంజూరు చేసిన తమ గ్రామానికి రైల్వే గేటు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. తమకు రైల్వే గేటు ఏర్పాటు చేసేలా ప్రభుత్వాలపై వత్తిడి తీసుకురావాలని గ్రామస్తులు వైసీపీ నాయకులను కోరారు.

## వర మహాలక్ష్మీ వ్రత ప్రత్యేక పూజలు

**హులగుంద, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



పవిత్ర శ్రావణమాసంలో శుక్రవారం రోజున నిర్వహించే వర మహాలక్ష్మి వ్రత ప్రత్యేక పూజా కార్యక్రమాం మండలంలోని ఆడపడుచులు భక్తిశ్రద్ధతో నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. వరమహాలక్ష్మి వ్రత సందర్భంగా ఇళ్లల్లో మహాలక్ష్మిని కళశాలతో ప్రతిష్టించి రంగురంగుల రకరకాల పుష్పాలతో మంట పాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి నైవేద్యాలను సమర్పించి ఆడపడుచులు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు

## గిరిజనులపై అటవీశాఖ ధౌర్జన్యం అపాలి-సిపిఎం

**ఆళ్లగడ్డ, ఆగస్టు 8, ప్రభాతవార్తః**



మండలంలోని చదరంపెంట చెంచు గిరిజనులు తమ పొలాలకు రక్షణగా వేసుకున్న కంచెను అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా తొలగించడాన్ని ప్రయత్నించడం మానుకోవాలని గిరిజనులపై దౌర జ్న్యాలను వెంటనే అపాలని సిపిఎం మండల కార్యదర్శి స్వాములు మండల నాయకులు కె.దినేష్ డిమాండ్ చేశారు. వారు శుక్రవారం చదరంపెంటలో గిరిజనులు సాగుచేస్తున్న పంట పొలాలను సిపిఎం పార్టీ మండల కమిటీ బృందం పరిశీలించారు. వారుమాట్లాడుతూ చదరంపెంటలో తర తరాలుగా గిరిజనులు స్థిరనివాసం ఏర్పాటుచేసుకొని సాగుచేసు కుంటున ్న భూములకు పథకం ద్వారా కంచెను వేసుకొని అటవీజంతువుల నుంచి గిరిజనులు తమ పంటను కాపాడుకుంటున్నారు. ఈకంచె వల్ల అటవీశాఖాధికారులకు ఏమి నష్టం జరుగుతుందని ప్రశ్నించారు. అటవీశాఖ అధికారులు దౌర్జన్యంగా పంట పొలాలకు రక్షణగా ఉన్న కంచెను తొలగించేందుకు ప్రయత్నించారు. గిరిజనులు అడ్డుకోవడంతో వారు వెనుతిరిగారు. అప్పటికైనా అటవీశాఖ అధికారులు గిరిజనులపై దౌర్జన్యాలను అపాలని గిరిజనులపై దౌర్జన్యంచేస్తే సిపిఎం పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు. 300 ఎకరాలకు పైగా గిరిజనులు భూములను అనుభవిస్తుంటే కేవలం 29మందికి 45 ఎకరాలు మాత్రమే అటవీ హక్కుల చట్టం పట్టాలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఇప్పటికైనా ఐటిడిఏ అధికారులు, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని గిరిజనులు సాగుచేసుకున్న భూములను రీ సర్వేచేసి అనుభవంలో ఉన్నవారికి పట్టాదారు బుక్కులు మంజూరు చేయాలన్నారు. సిపిఎం పార్టీ నాయకులు ఎన్ గోపాల్, రవికుమార్, చదరంపెంట చెంచు గిరిజనులు పోతన్న, లింగన్న, రాజశేఖర్, మహేష్, లక్ష్మి అంకమ్మ, వీరమ్మ పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ మహిళ గృహ సంపర్కం

**- ఘనంగా వరలక్ష్మీవ్రతం**

**నందవరం, ఆగస్టు 8, ప్రభాతవార్తః**



వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన నందవరంలో స్థానిక కసిరెడ్డి రజిత గృహం నందు విశ్వహిందూ పరిషత్ ఆద్వర్యంలో మహిళలకు గృహసంపర్కం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మహిళల పాదాలకు పసుపురాసి నుదుట కుంకుము, కంకణం ధరించి చేతికి గాజులు వేసి పూజకు ఆహ్వానించారు. వరలక్ష్మీదగ్గర వరలక్ష్మీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ పౌర్ణమి రోజు ముందుగా శుక్రవారం నిర్వహిస్తున్న వరలక్ష్మీ పవిత్రతను సాంస్కృతిక సాంప్రదాయాలను స్త్రీల యొక్క ఉనికిని తెలియపరిచారు. ఈకార్యక్రమంలో పాలొ ్గన్న మహిళలు వడ్డె జయంతి, హనుమంతమ్మ, కురువ రాజేశ్వరీ, కురువ పద్మ, కురువ శంకరమ్మ, కురువ అనిత, కురువ తిరుమలమ్మ, తోట రాజేశ్వరీ, బోయ విజయలక్ష్మి, బోయమల్లి భారతి, బెలగల్ పావని, జిమకల గోవిందమ ్మ, పూజారి కురువ శివమ్మ, సంఘాల మహేశ్వరీ, జింకల అనిత, విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రచార ప్రముఖ్ కసిరెడ్డి ఉపేంద్రరెడ్డి, నందవరం ఖండ కార్యదర్శి జింకల రవికుమార్, మంత్రాలయం ప్రఖండ గోరరక్షక్, గోవర్ధన్ నాయుడు, కార్యదర్శి జగదీష్, నందవరం గోరరక్షక్ తోట రమేష్, సహకార్యదర్శి గణేష్, ముని, ఉపాధ్యక్షుడు చుక్క వీరేష్ పాల్గొన్నారు.

## అనురాగానికి ప్రతీక.. రక్షాబంధన్ వేడుక..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఒక రక్షబంధనాన్ని తయారు చేసి దానిని తన భర్త ఇంద్రుడి చేతికి కడుతుంది. దాంతో ఇంద్రుడు నూతనోత్తేజంతో రాక్షసులపై పోరాడి విజయం సాధిస్తాడు. ఆ రోజు శ్రావణ పౌర్ణమి. అందుకే ఆ రోజున రక్షాబంధనం ధరిస్తే జయం కలుగుతుందనేది పురాణ ప్రతీతి..అంతేకాక బలి చక్రవర్తి కథ కూడా ఉంది.. ఇక మహాభారతంలో ద్రౌపది కృష్ణుల వృత్తాంతం మనకు రక్షా బంధన ప్రాముఖ్యతను తెలియజేస్తుంది..ఇక రాజపుత్ర వీరులు దీనికి అధిక ప్రాధాన్య మిచ్చారు. మేవాడ మహారాణి కర్మవతిపై బహదూర్‌షా కన్నేసి యుద్ధం ప్రకటించాడు..అప్పుడు ఆమె మొగల్ చక్రవర్తికి రాఖీ పంపి పరిస్థితి వివరిస్తుంది. మొగల్ చక్రవర్తి హుమయూన్ ఆమెను కాపాడుతాడు. ముఖ్యంగా స్వాతంత్ర్య సంగ్రామంలో మన సేనానులు చేతికి రక్షాబంధాలు కట్టుకుని యుద్ధం చేసినట్లు తెలుస్తోంది..దీన్ని వీర కంకణంగా సైనికులు భావించేవారు. మనుషుల్లో ప్రేమ, మమత, అనురాగాల్ని పెంపొందిచేందుకు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాకూర్ శాంతి నికేతన్‌లో రక్షా బంధన్ నిర్వహించేవాడు..

**సోదరి చేతి భోజనంతో విజయ సిద్ధి:-**
రాఖీ పౌర్ణమి రోజున సోదరి చేత రాఖీ కట్టించుకుని ఆమె తన శక్తి కొలది కానుకలిచ్చి, ఆమె చేతి భోజనం చేస్తే ఆ సంవత్సరమంతా సోదరుడికి అన్ని విషయాల్లో విజయం కలుగుతుందనేది పెద్దల మాట..ఇలా సోదరి చేతి భోజనం చేయటాన్ని భగినీ హస్త భోజనంగా పిలుస్తారు.. నేడు కేవలం తోడబుట్టిన అన్నదమ్ములకే కాకుండా తాము అన్నదమ్ములగా భావించే చుట్టు పక్కల వారికి సైతం రాఖీ కడుతూ ఒక కొత్త సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తున్నారు....

**జంధ్యాల పౌర్ణమి:-**
రాఖీ పౌర్ణమి రోజున బ్రాహ్మణులు జంధ్యాల పౌర్ణమిని జరుపుకుంటారు. ఈ సందర్భంగా యజ్ఞోపవేత ధారణకు అధికారం ఉన్న ప్రతి వారూ యజ్ఞోపవేతం (జంధ్యం)ను మార్చుకుంటారు. శ్రావణ పౌర్ణమికి ఇంకొక ప్రత్యేకత హయగ్రీవ జయంతిని జరుపుకోవడం..ఒకప్పుడు కేవలం మహారాష్ట్ర, గుజరాత్ వంటి ఉత్తరభారత రాష్ట్రాలకే పరిమితమైన రాఖీ పౌర్ణమి పండుగ క్రమేపీ దక్షిణాధి రాష్ట్రాలకు లోనూ ఎంతో వైభవంగా ప్రజలు జరుపుకుంటున్నారు..శనివారం రోజు రాఖీ పండుగను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోనున్నారు. ఇందు కోసం మార్కెట్‌లోని వివిధ రకాల రాఖీలను కొనుగోలు చేసే ప్రయత్నంలో సోదరీమణులు నిమగ్నమయ్యారు..

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం

**- మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురువాలని జడ్పీటీసీ జ్యోతి రామలింగేశ్వర్‌రెడ్డి పూజలు**

**పాములపాడు రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**



పాములపాడు మండలంలోని అయా గ్రామాల్లో శుక్రవారం భకి ్తశ్రద్దలతో వరలక్ష్మీవ్రతాన్ని జరుపుకున్నారు. మండలంలోని తుమ్మలూరు గ్రామంలో జడ్పీటీసీ జ్యోతి రామలింగేశ్వర్‌రెడ్డి దంపతులు వరలక్షీ వ్రతం సందర్భంగా పూజలు నిర్వహించారు. మండలంలో సకాలంలో వర్షాలు కురియాలని, పంటలు బాగ పండాలని, మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు పంపిణి చేసి మహిళలకు పసుపుకుంకుమలు పంపిణి చేశారు.

## శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఘనంగా వరలక్ష్మీవ్రతం

**రుద్రవరం, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**



మండలంలోని కొండమాయపల్లె -వెలగల పల్లె పొలిమేరలో ఉన్న శ్రీలక్ష్మిగోదా సమేత శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వరలక్ష్మీవ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారంజరిగిన వేడుకకు పరిసరగ్రామాల నుండి పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు హాజ రయ్యారు. లక్ష్మీ అమ్మవారికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ, పూజారి శివస్వాముల ఆధ్వర ్యంలో పూజా కార ్యక్రమాలు శాస్త్రోక్తంగా సాగాయి. మహిళలకు అమ్మవారికి పసుపు కుంకుమ గాజులు, పూజలు పండ్లు సమర్పించి తమ కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా భక్తులందరికి తీర్థప్రసాదాలు పంపిణి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు.

## నేడు ఆదోని పట్టణం, రూరల్‌లో విద్యుత్ కోతలు

**-మెయింటినెన్స్ పనుల నిమిత్తం విద్యుత్ కోతలు -విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌పురుషోత్తం**

**ఆదోనిలీగల్, ఆగస్టు08, ప్రబాతవార్త;**



ఆదోని పట్టణం మరియు రూరల్ పరిధిలో రెండో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పురుషోత్తం శుక్రవారం తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన మరింత మెరుగైన విద్యుత్‌ను అందించేందుకు మెయింటినెన్స్‌లో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ విషయాన్ని వినియోగ దారులు గుర్తించి విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## సాధన స్కూల్లో ముందస్తు రక్షాభంధన్ వేడుకలు

**తుగ్గలి, ఆగస్టు 8, ప్రభాతవార్త:**



మమండల కేంద్రమైన తుగ్గలిలోని సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు పాఠశాల కరస్పాండెంట్ దండు బాస్కర్‌యాదవ్ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాభంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినీలు విద్యార్థులకు ఱాఖీ కడుతూ నేను నీకు రక్ష. నీవు నాకు రక్ష మననమిద్దరం దేశానికి రక్షా అంటూ వాగ్దానం చేశారు. ఈ సంధర్భంగగా కరస్పాండెంట్ మాట్లాడుతు రాఖీ అనగా రక్షణ బంధం అన్నకు గానీ తమ్మునికి గాని ప్రేమ సూచకంగా సోదరి కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టీని కట్టడం ఈ పండుగ ప్రాధాన్య విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమలింగేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మీ అమ్మవారి వ్రతం

**వెల్దుర్తి, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



వెల్దుర్తి మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని భీమలింగేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మీ అమ్మవారి వ్రతం ఆలయ నిర్వాహకులు పూడూరు నాగేశ్వరమ్మ, పూడూరు లక్ష్మిరెడ్డిల ఆధ్వర్యంలో దంపతులు, ఆధ్యాత్మిక వేత్తలు, మఠాధిపతులు, పీఠాధిపతులతో కలిసి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు చేశారు. దంపతులు వరలక్ష్మీవ్రతంను పూనారు. అనంతరం భక్తులందరికి అన్నదానంను నిర్వాహకులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ధర్మ ప్రసార ప్రాంత ప్రముఖ్ అనంత విశ్వప్రసాద్, అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణ వ్యవస్థాపకులు రామాంజనేయులు, వెల్దుర్తి మందలధర్మప్రసార, సహ ప్రముఖ్‌లు పామయ్య యాదవ్, ఉప్పరి శాంతమ్మ, వెల్దుర్తి మండల ధర్మరక్షక్ తిమ్మయ్య, గ్రామపెద్దలు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి ప్రదీప్‌రెడ్డి రూ.50 వేలు విరాళం

**మంత్రాలయం, ఆగస్టు08, ప్రభాతవార్త ;**



మండలంలోని మాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన తాయమ్మవ్వ దేవాలయ అభివృద్ధికి వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి శుక్రవారం రూ.50 వేలు విరాళంగా అందించారు. సర్పంచ్ సీతారామిరెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు ఈ నగదును అందజేశారు. అంతకముందు ఆలయ కమిటీ సభ్యులు ప్రదీప్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ప్రదీప్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గురురాజారావు, గుండాల ఈరన్న, ముత్తన్న, భీమసేన, నరసింహులు, భీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని బస్‌స్టేషన్‌ను తనిఖీ..!

**– 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం – కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులందరికీ అందేలా చర్యలు – ఏపీఎస్ ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు**

**ఆదోనిలీగల్, ఆగస్టు08, ప్రభాతవార ;**



ఆదోని పట్టణంలోని బస్ స్టేషన్‌ను శుక్రవారం ఏపీఎస్ ఆర్టీసీ కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు సందర్శించారు. బస్‌స్టేషన్‌లో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 15వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించనున్న నేపథ్యంలో సమయానికి బస్సులు నడపడం, స్టేషన్ కాంపౌండ్ వాల్ ప్రతిపాదనలకు పంపడం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. డిపో గ్యారేజ్ సందర్శనలో సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్ ఫిట్‌నెస్‌పై నిరంతరం పర్యవేక్షణ అవసరమని సూచించారు. బస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలు



చెత్తరహితంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధి దారులందరికీ అందేలా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈయన వెంట ఆదోని డిపో మేనేజర్ మహమ్మద్‌రఫిక్, పట్టణ టీడీపీ నాయకులు వెంకటేష్‌చౌదరి, మారుతిచౌదరి, బస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాము కాటుతో వ్యక్తి మృతి

**క్రిష్ణగిరి, ఆగస్టు8, ప్రభాతవార్త :**



మండల పరిదిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బోయ సుంకన్న(45) అనే వ్యక్తి పాముకాటుతో మరణించినాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు మృతుడు తన కుమారుడుతో కలిసి బుధవారం రోజు తన కుమారుడితో గొర్రెను మేపడానికి వెళ్లాడు సు మారు 9.30 గంటల సమయాన పాము కరిచింది. వెంటనే కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం వెల్దుర్తి ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరిక్షించి ప్రాథమిక చికిత్స అనం తరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుచూ కోలుకోలేక గురువారం చనిపోయినాడు. బార్య శివమ్మ ఇచ్చిన పిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు.

## పత్తికొండ పెరవలి మీదుగా గుంతకల్లుకు బస్సు ప్రారంభం

**తుగ్గలి, ఆగస్టు 8, ప్రభాతవార్త :**




ప్రయాణికుల కోరిక మేరకు పత్తికొండ నుండి తుగ్గలి, పెరవలి, మద్దికెర మీదుగా ఆర్టీసీ ఆర్డినరీ బస్సు ను శుక్రవారం ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని సోమవారం జరిగిన స్పందనలో ఆర్డినరీ బస్సు నడపాలని తహాసిల్దార్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని దానిపై ఆర్టీసీ అధికారులు స్పంధించి బస్సు సర్వీసును ప్రారంభించారని తుగ్గలి నాగేంద్రం తెలిపారు. ఈ సంధర్భంగా ఆర్టీసీ అధికారులు మాట్లాడుతు పత్తికొండ నుండి పెరవలి మీదుగా ప్రతి రోజు నాలుగు సింగిల్స్(రెండు ట్రిప్పులు) ఉదయం 8 గంటలకు పత్తికొండలో బయలుదేరి గుంతకల్లుకు 9.15కు చేరుకొని అక్కడి నుండి 9.30 గంటలకు 10.45కు పత్తికొండకు చేరుకుంటుదని, మధ్యాహ్నం 3.15కు బయలు దేరుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రతిరోజు పూర్తిస్థాయిలో బస్సు ను నడుపబడుతుందని వారు తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ సర్వేను వెంటనే నిలిపి వేయాలి

**నందికొట్కూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :**




కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నదని అందులో భాగాంగానే ఎస్.ఆర్.ఐ.(జాతీయ పౌరసత్వ రిజిష్టర్)పౌరసత్వ చట్ట సవరణ(సిఏఏ) తీసుకొచ్చి దళితులు, మైనార్టీలు, వలస కార్మికుల ఓట్లను తొలగించాలని ప్రయత్నం చేశారని కావున వెంటనే ఎస్ ఐ ఆర్ సర్వేను నిలిపి వేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ చేసి పటేల్ సెంటర్‌లో పి.పక్కీర్‌సాహెబ్ అధ్యక్షతన ధర్నా చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వర్‌రావు మాట్లాడుతు నాడు దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మైనార్టీలు, ప్రజలు, ఆంధోళన చేపట్టడంతో వెనక్కి తగ్గడం జరిగిందని, వాటి స్థానంలో నేడు ఎన్నికల కమీషన్ అడ్డం పెట్టుకొని ఎస్ఐఆర్ పేరుతో బీహార్ ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందేందుకు సర్వే చేసి వలస కార్మికుల ఓట్లను మైనార్టీ ఓట్లను పెద్ద ఎత్తున తొలగించి బోగస్ ఓట్లు చేర్పించుకొని గెలవాలని చూస్తున్నదని ఆయన ఆరోపించారు. ఇదే విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేస్తామని ఎన్నికల సంఘం చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని టిడిపి ఈ విధానాన్ని వ్యతిరేకించగా ప్రతిపక్ష వైసిపి ఈ విధానాన్ని బలపరచడం మైనార్టీలకు ద్రోహం చేయడమేనన్నారు. కావున వెంటనే సర్వే నిలిపి వేయాలని లేని పక్షంలో ప్రజలను ఐక్యం చేసి ఆంధోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ప్రజా సంఘాల నాయకులు టి.గోపాలకృష్ణ, ఎం.కర్ణ, ఉస్మాన్‌బాష, ఓబులేషు, రామకృష్ణ, లింస్వామి, నాగన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రతం


**కర్నూలు విద్య, ఆగస్టు 8, ప్రభాతవార్తః**



శుక్రవారం విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యాలయంలో, నాగిరెడ్డి రెవిన్యూ కాలనీ, కర్నూలు సామూహిక వరలక్ష్మీ వ్రతం శ్రీభరతమాత ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం గుణంపల్లి నారాయణమ్మ ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం శిక్షణపొందే మాతృమూర్తులతో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో రంగం సునీత, కుమారి దుపాం సంఘవి, సువర్ణ, లలిత, శిరిష, మంజు, కవిత, పుష్పా, మహాలక్ష్మీ, మహాశ్వరీ, నాగమణి, సావిత్రి, విజయ్‌కుమారి, రాఘవి, ప్రసన్న, శ్రీలత, అన్నపూర్ణ రాజేశ్వరీ పద్మజ నాగమహేశ్వరీ, స్వాతి తదితర మాతృమూర్తులతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి గుడా సుబ్రమణ్యం, ఈపూరి నాగరాజు, శివకోటి చంద్రశేఖర్, ఉపేంద్రనాయక్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు సహకరించారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక

**మంత్రాలయం, ఆగస్టు08, ప్రభాతవార్త ;**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంత్రాలయంకు చెందిన టి.సోమేష్ పదో తరగతి విద్యార్థి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం అంపయ్య తెలిపారు. కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో ఈనెల 5వ తేదీన జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో హైజంప్ విభాగంలో జిల్లాస్థాయిలో ద్వితీయ స్థాం సాధించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు గంఉటూరు జిల్లా బాపట్లలో జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హెచ్ఎం అంపయ్య, ఉపాధ్యాయులు పాపన్న, బసవరాజు, రామదాసు, రామకృష్ణ, హరికృష్ణ తదితరులు అభినందించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని హెచ్ఎం అంపయ్య తెలిపారు.

## 10న మండల సర్వసభ్య సమావేశం

**చాగలమర్రి, ఆగస్టు 8, ప్రభాతవార్తః**

ఈనెల 10న మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వీరభద్రుడు అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు, సమావేశానికి ఎంపిటిసిలు, గ్రామ సర్పంచ్, అయాశాఖల అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి గదని బహూకరించిన మాజీ ఎమ్మెల్యే

**– ఆలయ అర్చకులకు అందజేత**

**ఆదోనిలీగల్, ఆగస్టు08, ప్రభాతవార్త ;**



మండలంలోని జాలిమంచి గ్రామంలో కొలువై ఉన్న సిద్ధాపురం ఆంజనేయస్వామికి వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మూడు కేజీల వెండితో ఆంజనేయస్వామి వారికి గదను చేయించారు. గద విలువ రూ.3.51 లక్షలుగా ఉందని, తనవంతుగా రూ.10 వేలు అందజేసినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ మేరకు శుక్రవారం గదను ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేను, వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా గౌరవాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, కర్నూలు జిల్లా వైస్సార్సీపీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ కప్పట్రాళ్ల శాంతకుమార్, నాయకులు, జాలిమంచి గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశబాషలందు తెలుగు లెస్సని నినదించిన శ్రీకృష్ణదేవరాయలు

**అవుకు రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**



దేశబాషలందు తెలుగు లెస్స అని నినదించిన మహారాజు దక్షిణభారతదేశ మొత్తాన్ని ఏకచక్రాధిపత్యముగా పరిపాలన చేసిన హంపి విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని వికలాంగుల సంఘం నాయకుడు ఉగరపు రంగడు పేర్కొన్నారు. విజయనగర సామ్రాజ్యనేత ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల కాలంలో రాయలసీమలో ప్రజలు వీధుల్లో రత్నాలను రాశులుగా పోసి అమ్మినారు. అంతటి ఘన కీర్తి చరిత్ర కలిగిన చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలని కొనియాడారు. కీ.శే. 07-08-1509వ సంవత స్రరం శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేకం సందర భంగా రంగడు ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర భంగా రంగడు శ్రీకృష్ణదేవరాయలను తలుచుకొని పలువురికి అన్నదానం నిర్వహించారు.

## ముసలిమడుగు బీసీ కాలనీలో వెలుగులు

**– ప్రభాతవార్తకు స్పందన**

**కొత్లపల్లె, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**



మండల పరిధిలోని ముసలమడుగు గ్రామం బీసీ కాలనీలో గత రెండు నెలలుగా వీధి దీపాలు వెలుగక కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను శుక్రవారం ప్రచురితమైన ఏవరు పట్టించుకోరు వీధి దీపాలు వెలగవు అనే ప్రభాతవార్త కథనానికి గ్రామ సర్పంచ్ జమిలా బీ పంచాయితీ కార్యదర్శి అజ్మతున్నిసా స్పందించి వీధి దీపాలు వెలిగేలా మరమ్మత్తులు చేయించి చర్యలు తీసుకున్నారు. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయానికి లైన్‌మెన్ లేకపోవడంతో వీధి దీపాల పనుల్లో అలస్యం అవుతుందని గ్రామ సచివాలయానికి లైన్‌మెన్ నియమించాలని గ్రామ సర్పంచ్ తెలిపారు.

## నోటీసులు ఇచ్చిన ఆర్.ఎం.పి.లు క్లినిక్ సేవలు

**పత్తికొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త :**



ఆర్.ఎం.పి. ప్రదమ చికిత్సలు మాత్రమే చేయాల్సి ఉండగా వారి స్తాయికి మించి వైద్యసేవలు అంధిస్తున్నారని ఆరోపణలు రావడంతో డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ రఘురాంరెడ్డి వారికి నోటీసులు జారీ చేశారు. అయితే వారు మధావిధిగా క్లినిక్‌లు తెరచి చికిత్సలు అంధిస్తున్నారు. పట్టణంలోని వినాయక హాస్పటల్, లక్ష్మీనరసింహ్మా హాస్పటల్, విజయ్‌ల్యాబ్, సర్కార్ క్లినిక్ వివిధ ప్రైవేట్ క్లినిక్‌లకు నోటీసులు ఇచ్చినప్పటికి కూడా వారు ఎప్పటిలాగే వైద్య సేవలు నిర్వహిస్తున్నారు. మేము చికిత్సలు అంధిస్తూ జిల్లా అధికారులకు వేలకు వేలు రూపాయలు ఇస్తున్నామని, అందుకే మేము క్లినిక్‌లు నడుపుకుంటన్నామని ఆర్ఎంపి వైద్యులు భాహటంగానే చెప్పడం ఆశ్చర్యకరం. ఇప్పటికైన జిల్లా వైద్యాధికారులు స్పంధించి వెంటనే స్తాయికి మించి వైద్యం చేస్తున్న ఆర్.ఎం.పి.లపై గు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఆళ్లగడ్డ మండల కో - ఆపరేటివ్ సొసైటి చైర్మన్‌గా నర్సిపల్లి మహాబూబ్ బాష



**ఆళ్లగడ్డ, ఆగస్టు 8, ప్రభాతవార్త ః**

ఆళ్లగడ్డ మండలం కో-ఆపరేటి సొసైటి చైర్మన్‌గా కోట కందుకూరు టిడిపి నాయకులు నర్సీపల్లి మహబూబ్ బాషా నూతనంగా నియమితులయ్యారు. ఈసందర భంగా కోటకందుకూరు టిడిపి నాయకులు అందరు కలిసి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్‌రాం దంపతులను అలాగే ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువ, బోకేలతో సనా ్మనించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ సొసైటి పరంగా ఎప్పుడు ఏ ఇబ్బందులు వచ్చినా తన దృష్టికి తేవాలని తెలిపారు. అనంతరం కో ఆపరేటివ్ సొసైటి చైర్మన్‌గా నూతనంగా నియమితులైన నర్సిపల్లి మహబూబ్ బాషా మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతలను అప్పటించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈకార్యక్రమంలో కోటకందుకూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**కొలిమిగుండ్ల, ఆగస్టు 8, ప్రభాతవార్తః**



మండల పరిధినిలోని అన్నిగ్రామాల్లో వరలక్ష్మీవ్రతం సందర భంగా ఇల్లువాకిలి అల్లుక్కొని మహిళలందరు వరలక్ష్మీవ్రతం ఘనంగానిర్వహించారు. మహిళలు వారికి ఇంటికి పిలుచుకొని పసుపు, కుంకుమ తాంబులాలు ఇచ్చి ఘనంగా వరలక్ష్మీవ్రతం నిర్వహించారు.

## అమ్మయ్య ఎట్టకేలకు అర్టిసి జలమయానికి మోక్షం

**కోవెలకుంట్ల, అగస్టు 8, ప్రభాతవార్త :**




వర్షాకాలం వస్తే చాలా కోవెలకుంట్ల అర్టిసి బస్టాండు జలమయం అయి చెరువును తలపిస్తుంది ఇలాంటి చెరువులాంటి బస్టాండు నీటిని తరలించాలని ఎంతో మంది ఇక్కడ పని చేసిన డియంకు వినతిపత్రాలుయ అందించిన స్పందలేదు. అయితే నూతనంగా డియంగా బాద్యతలుయచేపట్టిన డియం నాగరాజు నేనున్నాంటు ముందుకు వచ్చి వర్షనపు నీటిని బయటకు వంపే మార్గం సుమగము చేస్తున్నారు. కోవెలకుంట్ల అర్టిసి డిపో రీజన్‌లోనే మొదటి స్థానములో(లాబాలు) అలాంటి డిపోలోని బస్టాండు చిన్న వాటి వర్షము వస్తే చాలు చెరువను తలపించే విదముగా మారుతుంది. ఈవిషయమై గతంలో పని చేసిన ప్రతి డియం దృష్టికి ఇక్కడున్న ప్రయానికులు స్వచ్ఛంద సంస్థలు పత్రికలు తీసుకునివెల్లారు కాని ఎవరు స్పందించ లేదు. అయితే ఇటీవల డియంగా నూతనంగ బాద్యతలు చేపట్టిన డియం నాగరాజు స్పందించి వెంటనే వర్షపు నీటిన బయటకు పంపే కార్యక్రమమునకు శ్రీకారము చుట్టారు బస్టాండు వెలుపల ఉన్న డ్రైనేజి కాలువలో బస్టాండులోని వర్షపు నీటిని పంపి వేయడానికియజేసిపితో కాలువను త్రవ్వి ఇక్కడి నీరు అందులోకి పోయి బస్టాండు శుబ్రమంగా ఉండటానికి ఏర్పాటు చేశారు దీనితో డియం చేస్తున్న పనికి ప్రయాణికులు దన్యవాదాలు చెబుతూ ఇలాంటి అదికారులు పుస్కరాలకు ఒకరు వస్తారంటు కొనియాడారు.

## రంగనాథస్వామి పాలక మండల నియామకానికై దరఖాస్తుల ఆహ్వానం

**మద్దికెర, ఆగస్టు08, ప్రభాతవార్త ;**

మండలంలోని పెరవలి శ్రీ రంగనాథస్వామి దేవాలయ పాలకమండలి నియామకం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం ఆలయ కార్యనిర్వహణాధికారి వీరయ్య తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 27వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు స్థానిక కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా చీరలు, యూనిఫాం పంపిణీ

**– కీ.శే. గద్దల శాంతమ్మ 25వ వర్ధంతి సందర్భంగా పంపిణీ**

**– హర్షం వ్యక్తం చేసిన పారిశుద్ధ్య కార్మికులు**

**మద్దికెర, ఆగస్టు08, ప్రభాతవార్త;**




మండలకేంద్రమైన మద్దికెరలో హరిజన కాలనీలో గద్దల రాజకుమార్ తల్లి కీ.శే. గద్దల శాంతమ్మ 25వ వర్ధంతి సందర్భంగా శుక్రవారంనాడు పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ బండారు సుహాసిని, మాజీ సర్పంచ్ కొత్తపేట వెంకటేశ్వర్‌రెడ్డి, వైసీపీ జిల్లా ఎస్సీ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు, పాస్టర్ చెరువు ఆనంద్ చేతుల మీదుగా అందించారు. పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి చీరలు, పురుషులకు యూనిఫాం వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు భాస్కర్, ఎడవల్లి అంజి, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి కింద చెక్కులను పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

**– బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**– సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సద్వినియోగం చేసుకోవాలి**

**దేవనకొండ, ఆగస్టు08, ప్రభాతవార్త;**



ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలకేంద్రమైన దేవనకొండలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను అందించినట్లు దేవనకొండ టీడీపీ నాయకులు బండిగింజల రంగన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల వీరేష్, టీడీపీ సీనియర్ నాయకులు మలకన్న, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ భర్త మాల బండ్లయ్య, టీడీపీ పట్టణాధ్యక్షులు మస్తాన్, ఉపాధ్యక్షులు కుక్కలు తిమ్మయ్య, రాజాసాహెబ్, వార్డు మెంబర్ వడ్డే గోవింద్ తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఆకుల వీరేష్ మాట్లాడుతూ లబ్ధిదారులు కాకర్ల మల్లేశ్వరికి రూ.25,541, బోయ నరసింహులకు రూ.25,555 చెక్కులను అందించినట్లు చెప్పారు. అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో లబ్ధిదారులు సొంతంగా ఖర్చు పెట్టి ఆర్థిక ఇబ్బందులు పడకూడదని సీఎం చంద్రబాబునాయుడు సీఎం సహాయ నిధికింద ఆర్థికంగా ఆదుకునేందుకు చెక్కులను అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాముడు, సుభాన్, బంగి రంగన్న, రహిమాన్, చాందు, బడేసాహెబ్, టైపు ఎహసేని తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన బీజేపీ మండలాధ్యక్షులు

**– దేవనకొండ ప్రభుత్వ ఆసుపత్రికి ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమించాలని వినతి**

**దేవనకొండ, ఆగస్టు08, ప్రభాతవార్త;**



కర్నూలులో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను శుక్రవారం బీజేపీ దేవనకొండ మండలాధ్యక్షుడు కిరణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. దుశ్శాలువా వేసి సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను బీజేపీ మండలాధ్యక్షులు మంత్రికి వివరించారు. దేవనకొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన కొరత ఉందని, మండలంలో 44 గ్రామాలు ఉన్నాయని, దాదాపుగా 90 వేలకు పైగా జనాభా ఉన్నారన్నారు. అత్యవసరంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు రక్త పరీక్షలు నిర్వహించాలన్నా చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇక్కడ ఇన్‌చార్జి ల్యాబ్ టెక్నీషియన్ ఉండడంతో చాలా ఇబ్బందిగా మారిందన్నారు. మండలానికి ఒక ల్యాబ్ టెక్నీషియన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలోనే దేవనకొండ ప్రభుత్వ ఆసుపత్రికి ల్యాబ్ టెక్నీషియన్‌ను నియమిస్తామని హామీ ఇచ్చారు.

## ఘనంగా దేవమ్మ దేవాలయ ప్రారంభోత్సవం

**మంత్రాలయం, ఆగస్టు08, ప్రభాతవార్త;**



మండలంలోని 52-బసాపురం గ్రామంలో నూతన దేవమ్మ ఆలయం ప్రారంభోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వైసీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి, కాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా అమ్మవారి విగ్రహానికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## నేడే క్షేత్రగుడి ఆంజనేయస్వామి రథోత్సవం

**– అన్ని ఏర్పాట్లు పూర్తి**

**హాలహర్వి, ఆగస్టు08, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన హాలహర్వికి సమీపంలో వెలిసిన శ్రీ క్షేత్రగుడి ఆంజనేయస్వామి రథోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరగనుంది. రథోత్సవ ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం స్వామివారికి బిందెసేవ, కోలాట, పల్లకిసేవ నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులను రథంపై ప్రతిష్ఠించి రథాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. రథోత్సవ ఉత్సవాలు తిలకించేందుకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు-డిపిఓ భాస్కర్

: వార్తకు స్పందన.. స్పందించిన జిల్లా అధికారులు
: 9వ వార్డును పరిశీలించిన డిపిఓ భాస్కర్‌తో జిల్లా మలేరియా అధికారి డాక్టర్.నూకరాజు..
: మురికికాల్వలు శుభ్రం చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లించిన గ్రామపంచాయతీ అధికారులు..
: వెల్దుర్తి సిహెచ్‌సికి వెళ్లి జ్వరాలతో వైద్యసేవలు పొందుతున్న వారి వివరాలను సేకరించిన డిపిఓ, జిల్లా మలేరియా అధికారి..



**వెల్దుర్తి,ఆగస్టు8,ప్రభాతవార్త :** వెల్దుర్తిలో ప్రబలిన జ్వరాలు అనే శీర్షిక ప్రచురణపై కర్నూలు జిల్లా అధికారులు స్పందించారు.కర్నూలు జిల్లాకలెక్టర్ పి.రంజిత్‌బాష ఆదేశాల మేరకు డిపిఓ భాస్కర్,జిల్లా మలేరియా అధికారి డాక్టర్.నూకరాజు శుక్రవారం వెల్దుర్తికి వచ్చారు.ముందుగా వెల్దుర్తి మేజర్‌గ్రామపంచాయతీ కార్యాలయం చేరుకున్నారు. పట్టణంలోని 9వ వార్డులో వారు డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్,మేజర్‌గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్‌తో కలిసి పర్యటించారు.జ్వరం బారిన పడి వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యసేవలు పొందుతున్న చిన్నారి సమ్రిన్ ఇంటికి వెళ్లి పరిసరాలు చూసి ఇంట్లో ఎక్కువ కాలం గచ్చులలో నీరు నిల్వ ఉంచరాదన్నారు.ఇంటి చుట్టూ మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కుటుంబసభ్యులకు సూచించారు.కాచి చల్లార్చిన నీటిని ఇంటిల్లిపాది త్రాగాలన్నారు.ప్రజలందరూ ఆరోగ్యనియమాలు పాటించాలన్నారు.ఆ చిన్నారి ఇంట్లో కుటుంబసభ్యులు,చుట్టూప్రక్కల వారి రక్తన మునాలు సేకరించాలని వైద్యసిబ్బందికి సూచించారు.పట్టణంలోని 9,14,15 వార్డులలో డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్,ఇఓ లక్ష్మీనాథ్‌లు గ్రామ పంచాయతీ కార్మికులతో మురికి కాల్వలు శుభ్రం చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలతో డిపిఓ,జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ భోజనంకు ముందు తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు.ఒకటి కంటె ఎక్కువ రోజులు జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చూయించుకొని వైద్యుల సలహా మేరకు రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. పారిశుద్ధ్యంపై ఎవరైనా సరే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కర్నూలు జిల్లా డిపిఓ భాస్కర్ సంబంధిత అధికారులకు హెచ్చరించారు.అనంతరం జిల్లా మలేరియా అధికారి డాక్టర్.నూకరాజు,డిపిఓ భాస్కర్‌తో కలిసి వెల్దుర్తి సిహెచ్‌సికి చేరుకొని జ్వరాలతో వైద్యసేవలు పొందుతున్న వెల్దుర్తికి చెందిన చిన్నారి స మ్రిన్,సుంకన్న,కొసనాపల్లికి చెందిన గోపాల్‌ల ఆరోగ్య వివరాలు వైద్యులు రంగస్వామి, వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వీరికి మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా జాతీయరహదారి ప్రక్కన గల 14వ వార్డుకు చెందిన కృష్ణ నిన్నటి దినం గురువారం వెల్దుర్తి సిహెచ్‌సికి వచ్చి ఓపి తీసుకొని వైద్యులచే చూయించుకొని మందులు తీసుకున్నాడు.అయితే జ్వరం తగ్గక పోవడంతో శుక్రవారం తిరిగి వైద్యశాలకు రాగా వైద్యులు సూచనల మేరకు వైద్యపరీక్షలు చేయించుకోగా టైఫాయిడ్ జ్వరం వచ్చినట్లు ల్యాబ్ రిపోర్టు ఉందని వైద్యులు తెలిపారని కృష్ణ అన్నారు.పోలీస్‌స్టేషన్ ఎదుట ప్రధానరహదారిపై మురికి నీరు నిల్వ ఉండకుండా,వెల్దుర్తి సిహెచ్‌సి ఎదుట కొత్తబస్టాండ్ వరకు ఖాళీ స్థలాలలో నిల్వ ఉన్న నీటి గుంతలను మట్టితో మూయించాలని డిపిఓ భాస్కర్ గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు. ఎంపిపిఎస్ మెయిన్ పాఠశాల,పోలీస్ క్వార్టర్స్ వెనుక,ప్రక్కన ఉన్న కాలువలను శుభ్రం చేయించాలన్నారు.ఇంటింటికి తిరిగి ఆరోగ్యవివరాలను తెలుసుకోవాలని సంబంధిత సిబ్బందిపై,పట్టణంలోని పలుచోట్ల మురికినీరు నిల్వ ఉండడంతో గ్రామపంచాయతీ మేస్త్రీపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వైభవంగా సాముహీక వరలక్ష్మీవ్రతం

: నందవరంలో శ్రీచౌడేశ్వరీదేవి మాత ఆలయంలో వైభవంగా సాముహీక వరలక్ష్మీవ్రతం



**బనగానపల్లె, ఆగష్టు 8,ప్రభాతవార్తః** మండలంలోని కాశీవిశాక్షీ ప్రతిరూపమైన శ్రీచౌడేశ్వరదేవి మాత రూపంలో శ్రావణ శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతాలు వైభవంగా జరిగాయి, శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం పురస్కరించుకొని దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి శ్రీనివాసరెడ్డి ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఉచిత సామూహిక వరలక్ష్మీవ్రతాలకు ప్రత్యేక స్పందన లభించింది. ముందుగ ప్రధాన ఆలయంలో మూల అమ్మవారిక వేకువజామున అమ్మవారిని సుప్రభాతంతో మేలోకొల్పి సహస్రనామర్చన, నిత్యార్చణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక మండపంలో చౌడేశ్వరీదేవి ఉత్సవమూర్తిని కొలువుంచి అమ మ్మవారి సమక్షంలో ఆలయవంశపార్యంపర్య అర్చకులు ఏ సుబ్బయ్య, ప్రసాద్, ఆలయ వేదపండితులు ప్రదీప్ శర్మ, పవన్ శర్మ, రామకృష్ణ శర్మలు శాస్రోక్తంగా వరలక్ష్మీ వ్రత పూజలునిర్వహించారు. మండపం ఎదురుగా ఆలయ ప్రాంగణణ చుట్టు పెద్ద సఖ్యలో ముత్తయిదువులు సామూహిక వరలక్ష్మీవ్రతాల్లో పాల్గొని భక్తిశ్రద్దలతో పూజలు చేశారు. ముత్తయిదువులకు దేవస్థానం యంత్రాంగం పూజా సామాగ్రిని ఏర్పాటు చేసింది. వరలక్ష్మీవ్రతాన్ని జరిపించుకున్న మహిళలకు దేవస్థానం తరుపున జాకెట్, గాజులు, తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులకు సుమారు 4వేల మందికి దేవస్థానం అన్నదాన సత్రం నందు అన్నదాన వితరణ చేయడం జరిగింది, అదేవిధంగా పౌర్ణమిని పురస్కరించుకొని సాయంత్రం పల్లకీసేవ సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించడం జరిగింది. వచ్చిన భక్తులకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఆలయఅభివృద్ధి కమిటీ చైర్మన్ కుమార్‌రెడ్డి భక్తులకు ఎటువంటి ఇబ్బబుదలు లేకుండా షామియాన తాగునీటి సౌకర్యం అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు.

## కర్నూలు ఎంపీ నాగరాజుకు రాఖీ కట్టిన నంద్యాల ఎంపీ శబరి



**కర్నూలు ఆగస్టు 8 ప్రభాతవార్త ప్రతినిధి :** రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు గారికి నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి రాఖీ కట్టారు. ఢిల్లీలోని పార్లమెంటులో శుక్రవారం ఎంపీ నాగరాజుకు బైరెడ్డి శబరిగారు రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవుడి ఆశీస్సులతో శబరి కుటుంబ సభ్యులు ఎప్పుడూ ఆనందంగా, ఆరోగ్యంగా ఐశ్వర్యంతో జీవించాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఆకాంక్షించారు.

## ఎరుపెక్కిన కందనవోలు..!

: కదంతొక్కనున్న కామ్రేడ్స్..!



**కర్నూలు ఆగస్టు 8 , ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు జిల్లాలో భూస్వాములకు పెత్తందారులకు ఫ్యాక్షయనిష్టులకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ 24వ జిల్లా మహాసభలు కర్నూలు పట్టణంలో ఆగస్టు 9 10 11 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రామచంద్రయ్య సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జగదీష్ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య లెనిన్ బాబు శేఖర్ జగన్నాథం పాల్గొంటున్నారు. మహాసభల సందర్భంగా కర్నూలు పట్టణం ఎరుపు వర్ణం సంతరించుకుంది. శనివారం ఉదయం జిల్లాపరిషత్ నుంచి పాతబస్టాండ్ వరకు ర్యాలీ మరియు బహిరంగ సభ మిగిలిన రెండు రోజులు ప్రతినిధుల మహాసభ జరిగుతుందని వారు తెలిపారు.

## పైప్‌లైన్ కానీ వాల్స్ కాని ధ్వంసం చేస్తే చర్యలు -ఎమ్మెల్యే



**పత్తికొండ,ఆగష్టు 8,ప్రభాతవార్త:** పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని 68 చెరువులకు సంభంధించిన పైప్‌లైన్ కానీ వాల్స్ కాని గ్రామాలలోని ప్రజలు ధ్వంసం చేసినన ఒక వాల్ నుండి మరోక వాల్ మార్చిన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని శాసనసభ్యులు కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. చెరువులకు నీళ్ళు వచ్చే పైపులైన్‌కు ఎటువంటి నష్టం వాటిల్ల కుండా రైతులు చూచుకోవాలని ఆయన తెలిపారు. మన గ్రామ చెరువులలో నీళ్ళు ఉంటే పశువులకు మరియు సాగు, త్రాగునీటికి ఇబ్బందులు ఉండవని దానితో పాటు భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. కావున 68 చెరువులకు సంభందించిన పైపులకు కానీ వాల్స్‌కు ఎటువంటి నష్టం కలగకూడదని, అలా చేస్తే ప్రభుత్వం తీసుకునే కఠిన చర్యలకు భాధ్యులు అవుతారని ఎమ్మెల్యే సూచించారు.

## ఆస్పరి సి.ఐ.గా ఏ.గంగాధర్

**ఆస్పరి,ఆగష్టు 8,ప్రభాతవార్త:** ఆస్పరి పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్‌గా ఏ.గంగాధర్ శుక్రవారం పదవి భాధ్యతలు చేపట్టారు. ఈయన కర్నూలు విఆర్‌లో ఉన్నారు.గతంలో ఇక్కడ పని చేసిన సి.ఐ.మస్తాన్‌వలి కర్నూలుకు విఆర్‌కు బదిలీ అయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు సర్కిల్ పరిధిలో ప్రజలు శాంతిభద్రతలకు సహాకరించాలని, గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, అన్ని వేళలలో ప్రజలకు అందుబాటులో ఉంటామని ఏమైన సమస్యలు ఉంటే మాదృష్టికి తేవాలని చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని, రానున్న పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఆయన తెలిపారు.



# వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలసుల అనుమతి తీసుకోవాలి

: కమిటి సభ్యులు వినాయక విగ్రహాల వివరాలను అందించాలి
: శాంతి భద్రతాలకు ఉల్లంఘన కలిగించకుండా పండుగను జరుపుకోవాలి
: నిమజ్జనానికి 3రోజులు మాత్రమే అనుమతులు : ఆత్మకూరు అర్బన్ సిఐ రాము



**ఆత్మకూరు,ఆగస్టు08,ప్రభాతవార్త:** ఈనెల 27వతేదిన వినాయకచవితి పండుగను పురస్కరించుకునే కమిటి సభ్యులకు గ్రామాలు, పట్టణాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునే ప్రతి ఒక్కరు తప్పని సరిగ్గా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఆత్మకూరు అర్బన్ సిఐ రాము శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాలలో ఎన్ని వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. అనే వివరాలను కమిటి సభ్యులు, గ్రామస్తులు పోలీసుల దృష్టికి తీసుకోని రావాలని తెలిపారు. పోలీసుల అనుమతులు లేకుండా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటే చర్యలు తీసుకోక తప్పదన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అన్ని కులమాతాలకు అతీతంగా సంప్రదాయ పండుగలను జరుపుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు ఉల్లంఘన కలిగించే విదంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తీసుకోక తప్పదన్నారు. 26 వినాయక విగ్రహాలను మండపాలలో ఏర్పాటు చేసుకోని 27పండుగతో భక్తులు ఉంటారని తెలిపారు. 3రోజుల తర్వాత నిమజ్జనం చేసేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు సిద్దం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలు, పట్టణాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలీసుల అనుమతితో ఏర్పాటు చేసుకోవాలని పత్రిక ముఖంగా ఆత్మకూరు అర్బన్ సిఐ రాము తెలియజేశారు.


# శ్మశానానిక వెళ్లాలంటే ముళ్ళకంపలే..!



**కొలిమిగుండ్ల, ఆగష్టు 8, ప్రభాతవార్తః** శ్మశాసన వాటికకు వెళ్లాలంటే ముళ్లకంపల్లో వెళ్లాల్సిన పరిసి ్థతి ఏర్పడిందని పలువురు బాధపడుతున్నారు. గతంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్వయంగా స్మశాన వాటిక రోడ్డును గుర్తించి ముళ్ళచెట్లను జేసిబితో రహదారిని పూర్తిగా క్లీన్ చేయించడం జరిగింది, అయితే మళ్లి వర్షాలు పడడంతో గ్రావెల్‌రోడ్డు మీద మళ్లీ ముళ్లచెట్లు పెరిగి స్మశానానికి వెళ్లాలంటే చాల ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు ఉన్నాయని ఈపరిస్థితిని స్థానిక నాయకులు, అధికారులు గుర్తించి శాశ్వత పరిష్కారం కనుగొనే విధానంతో స్మశానానికి బ్రిడ్జి నుండి స్మశానం వరకు బిటిరోడ్డును, లేదా సిమెంట్ రోడ్డును వేయాలని స్థానికనాయకులు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి శాశ్వత పరిష్కారం చేస్తే తప్ప మండల కేంద్రంలో ఏవరు చనిపోయినా మళ్ళకంపలో వెళ్లాల్సిన పరిస్థితి. బిటి రోడ్డు లేదా సిమెంట్‌రోడ్డు వేస్తే ప్రజలం దరు సంతోషిస్తారని పలువురు కోరుతున్నారు.

# పదేళ్ల బాలుడికి అరుదైన క్లోమ సమస్యను..తగ్గించిన కిమ్స్ వైద్యులు

: పాంక్రియాస్‌లో ఎక్కువ సంఖ్యలో రాళ్లు ..
: వాటివల్ల ఉబ్బిపోయిన పాంక్రియాస్ పైపు ..
: ఫ్రేస్ ప్రొసీజర్‌తో సమస్య తగ్గించిన కిమ్స్ వైద్యులు




**కర్నూలు హాస్పిటల్ ఆగస్టు 8 ప్రభాతవార్త :** పిల్లల్లో చాలా అరుదుగా కనిపించే సమస్య.. క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్. అంటే దీర్ఘకాలం పాటు క్లోమంలో రాళ్లు ఏర్పడడం. ఇది దక్షిణ భారతదేశంలో ప్రతి లక్ష మంది పిల్లల్లో 126 మందికి మాత్రమే, అంటే 0.126 మందికే వస్తుంది. ఇలాంటి అరుదైన సమస్య కారణంగా తీవ్రమైన కడుపునొప్పి, జ్వరం, ఇతర సమస్యలతో బాధపడుతున్న రితిక్ అనే పదేళ్ల బాలుడికి కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యనిపుణులు ఫ్రేస్ ప్రొసీజర్ అనే శస్త్రచికిత్స చేసి సమస్యను పరిష్కరించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎస్.జె. జానకిరామ్, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఎం.శ్రీకాంతబాబు మీడియాకు తెలిపారు. "రితిక్‌కు ఐదేళ్ల వయసు ఉన్నప్పటి నుంచి ఈ సమస్య ఉంది. ఇది క్రమంగా పెరుగుతూ పోయే వ్యాధి దీనివల్ల పాంక్రియాస్ (క్లోమం)లో చాలా పెద్ద సంఖ్యలో రాళ్లు ఏర్పడతాయి. అవి హెడ్ ప్రాంతంలో ఎక్కువగా ఉంటాయి. మామూలుగానే క్లోమంలో హెడ్ ప్రాంతం పెద్దదిగా ఉంటుంది. బాడీ, టెయిల్ భాగాలు కాస్త చిన్నగా ఉంటాయి. మన శరీరానికి అవసరమైన ఇన్సులిన్ విడుదల చేయడం, అలాగే జీర్ణక్రియకు దోహదపడడం అనేవి క్లోమం ప్రధాన విధులు. అయితే, ఇలా రాళ్లు ఏర్పడడం, ఐదేళ్లుగా అవి అలాగే ఉండిపోవడంతో తరచు ఆ బాలుడికి విపరీతమైన కడుపునొప్పి వచ్చేది. దానికి ఎప్పటికప్పుడు స్థానికంగా ఉండే ఆస్పత్రులకు తీసుకెళ్లి చూపించేవారు. చివరకు ఒకానొక దశలో తమ వల్ల కాదని, హైదరాబాద్ తీసుకెళ్లిపోవాలని కూడా సూచించారు. కానీ వాళ్లు కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రి గురించి తెలుసుకుని ఇక్కడకు తీసుకొచ్చారు. ఇక్కడ ముందుగా బాబుకు ఎంఆర్ఐ పరీక్ష చేసి, లోపల పరిస్థితి ఏంటన్నది పూర్తిగా తెలుసుకున్నాం. ఇలాంటి సమస్యకు ఫ్రేస్ ప్రొసీజర్ మాత్రమే చేయాలని నిర్ణయించాం. అయితే రోగి వయసు పది సంవత్సరాలే కావడంతో పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఎం. శ్రీకాంతబాబు సాయం కూడా తీసుకున్నాం. ఇద్దరం కలిసి ముందుగా బాలుడి పాంక్రియాస్‌ను తెరిచి, అందులో ఉన్న రాళ్ల అన్నింటినీ తొలగించాం. వాటితో పాటు కొంత కణజాలాన్ని (టిష్యూ) కూడా తీసేయాల్సి వచ్చింది. రాళ్లు ఏర్పడడంతో పైప్ బాగా ఉబ్బి ఉంది. ఆ రాళ్లను తొలగించిన తర్వాత అది సాధారణ స్థితికి చేరుకుంది. కొంత చిన్న పేగును కూడా అలాగే కత్తిరించి, తర్వాత ఈ రెండింటినీ కలిపి కుట్లు వేశాం. ఈ శస్త్రచికిత్స వల్ల బాలుడికి ప్రధానంగా నొప్పి అనేది పూర్తిగా తగ్గిపోతుంది.కానీ క్లోమం పనితీరు ఇంతకుముందులా సాధారణంగా ఉండదు కాబట్టి భవిష్యత్తులో మధుమేహం వచ్చే అవకాశాలు ఎక్కువ. అలాగే ఏదైనా నూనె పదార్థం తిన్నప్పుడు ఆ నూనె కూడా మలంతో పాటు బొట్లుబొట్లుగా పడిపోయే అవకాశం (ఆయిల్ స్టూల్స్) ఉంటుంది. దానికి కూడా మందులు ఇచ్చాం. ఇది దీర్ఘకాలం పాటు పెరుగుతూ ఉండే వ్యాధి. అందువల్ల దీన్ని పూర్తిగా నయం చేయడం సాధ్యం కాదు. రాళ్లు పూర్తిగా తొలగించ డంతో నొప్పి మాత్రం పూర్తిగా పోతుంది. ఈ విషయాలన్నింటినీ బాలుడి తల్లిదండ్రులకు వివరంగా తెలిపి, అతడి విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించాం" అని డాక్టర్ జానకిరామ్, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఎం.శ్రీకాంతబాబు తెలి పారు. సాధారణంగా ఇలాంటి సంక్లిష్టమైన సమస్య లకు హైదరాబాద్, బెంగళూరు లాంటి పెద్ద నగరాల్లోనే చికిత్స చేయించాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు కర్నూలు కిమ్స్ ఆస్పత్రిలో కూడా అన్ని విభాగాల నిపుణులు, అత్యాధునిక సదుపాయాలు ఉండడంతో రాయలసీమ వాసులకు అనుకూలంగా ఉంది.

## చెరువును తలపిస్తున్న.. ఆర్డీటీ కాలనీ..!

– నీటిని తొలగించి చదును చేయాలని సీపీఎం పార్టీ నాయకుల డిమాండ్




**కౌతాళంరూరల్, ఆగస్టు08, ప్రభాతవార్త;** మండలంలోని ఎరిగేరి గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆర్డీటీ కాలనీలోని ఇళ్లన్నీ నీళ్లతో నిండిపోయాయి. దీంతో ఆ కాలనీ చెరువును తలపిస్తోందని సీపీఎం పార్టీ మండల కన్వీనర్ బి.ఈరన్న, మండల నాయకులు ఎ.వీరేష్, ఉలిగయ్య, వెంకటేష్ అన్నారు. శుక్రవారం వారు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీలు కాబట్టి ఆర్డీటీ కాలనీలో నెలకొన్న సమస్యలను నాయకులు గానీ, అధికారులు గానీ పట్టించు కోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కాలనీలో నిలిచిన నీటిని తొలగించి, గరుసును వేసి చదును చేయాలని కోరారు. అలాగే ఇళ్ల మధ్య డ్రెయినేజీ ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## మంత్రి నాదెండ్లను కలిసిన ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి



**ఆలూరు, ఆగస్టు08, ప్రభాతవార్త;** విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్‌ను, ఎమ్మెల్సీ హరిప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి తెర్నేకల్ వెంకప్ప తెలిపారు. ఆలూరు నియోజకవర్గ సమస్యలు, కూటమి అభివృద్ధి అంశాలను చర్చించినట్లు తెలిపారు. సెప్టెంబర్ నుంచి దూకుడుగా ప్రజల మధ్యకు వెళ్లి కూటమి విజయాలను పరిచయం చేస్తూ ప్రజల పక్షాన నిలబడతామన్నారు. ఈ భేటీలో ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ సమన్వయకర్త చింత సురేష్‌బాబు పాల్గొన్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**హోళగుంద ఆగస్టు08, ప్రభాతవార్త;** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు తల్లిదండ్రులు కోనేరు నాగప్ప,నాగమ్మ తెలిపారు మండల కేంద్రమైన హోళగుంద లోని బీసీ కాలనీ నందు నివాసముంటున్న దంపతుల ఏకైక కుమారుడు కోనేరు రంగప్ప 25 (సం)రోడ్డు ప్రమాదంలో కోలుకోలేక మృతి చెందినట్లు తల్లిదండ్రులు తెలియజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం తల్లిదండ్రుల వివరాలు మేరకు గత ఐదు రోజుల క్రితం హాలహర్వి మండలం చింతకుంట గ్రామం వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం బళ్ళారి ఆసుపత్రికి తీసుకెళ్లే వైద్యులతో చికిత్స అందిస్తుండగా కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఏకైక కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటనతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు తీవ్ర కంటతడి పట్టించింది. ఏకైక కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో దిక్కులేని మా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు గ్రామస్తులు కోరారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితలో చేర్చడానికి సహకరించండి

– కేంద్ర మంత్రిని కలిసి విన్నవించిన ఏపీవీబీఎస్ నాయకులు



**ఆలూరు, ఆగస్టు08, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడిని ఢిల్లీలో కలిసి విన్నవించినట్లు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీవీబీఎస్) రాష్ట్ర అధ్యక్షులు క్రాంతినాయుడు, కర్నూలు జిల్లా నాయకులు అర్జున్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ రాజ్యాంగ ఉల్లంఘన జరిగిన అంశంపై పార్లమెంటులో గళం వినిపించాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వం వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. ఎస్టీ జాబితాలోకి చేర్చే అంశంపై కచ్చితంగా కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవీబీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు వాల్మీకి అర్జున్, అనంతపురం జిల్లా అధ్యక్షులు మాధవయ్య, ప్రధాన కార్యదర్శి తలారి ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు అంకె రామలింగమయ్య, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, ఆలూరు యువజన విభాగం అధ్యక్షులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ శక్తిపీఠంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పూజలు



**వెల్దుర్తి,ఆగస్టు8, ప్రభాతవార్త :** జోగులాంబ శక్తిపీఠంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి,శివునికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కుటుంబ సభ్యులతో కలిసి పట్టుచీర సమర్పించారు.శివునికి అభిషేకం చేసి కుంకుమార్చన జరిపించారు.ఆలయ అర్చకులు ఆమెకు, కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో కంగాటివాసంతమ్మ, భువనేశ్వరమ్మ,కంగాటి రాంమోహన్‌రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.